ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 18.07.2026 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. దేశ తొలి ప్రైవేట్ ఆర్బిటాల్ రాకెట్ **విక్రమ్-1** విజయం పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్కైరూట్ ఏరోస్పేస్‌ను అభినందించారు.

2. 72వ జాతీయ చలనచిత్ర అవార్డులను ఈరోజు ప్రకటించారు. ఉత్తమ నటుడి అవార్డు కార్తిక్ ఆర్యన్, మమ్ముట్టిలకు సంయుక్తంగా లభించింది. ఉత్తమ నటి యామీ గౌతమ్ ఎంపికయ్యారు. ఉత్తమ తెలుగు చిత్రంగా కమిటీ కుర్రాళ్లు సినిమా జాతీయ పురస్కారానికి ఎంపికైంది.

3. ఆరోగ్యకరమైన సమాజమే బలమైన దేశానికి పునాది అని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు.

4. పెన్షన్ ఫిర్యాదుల పరిష్కారంలో పెన్షన్ దారుల ఆందోళనలు, ఆకాంక్షలను తీర్చడంపై దృష్టి పెట్టాలని కేంద్ర సిబ్బంది, ప్రజా ఫిర్యాదులు, పెన్షన్ల శాఖ సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు.

--------------------------------

**REV VIKRAM ONE SUCCESSFUL**

దేశ తొలి ప్రైవేట్ ఆర్బిటాల్ రాకెట్ **విక్రమ్-1**, 'మిషన్ ఆగమన్ విజయవంతంగా ప్రయోగించారు. ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీహరికోటలో ఉన్న సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ నుండి మధ్యాహ్నం 12.05 గంటలకు ఈ రాకెట్ నింగిలోకి దూసుకెళ్లింది. ఈ మైలురాయితో ప్రైవేట్ ఆర్బిటాల్ లాంచ్ సామర్థ్యాన్ని సాధించిన ప్రపంచంలోనే మూడవ దేశంగా భారత్ నిలిచింది. ఈ

విజయం పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్కైరూట్ ఏరోస్పేస్‌ను అభినందించారు. మోదీ స్కైరూట్ బృందంతో ఫోన్‌లో మాట్లాడి, ఈ చారిత్రాత్మక అంతరిక్ష ఘనతను కొనియాడారు. అంతేకాకుండా, విక్రమ్-1 బృందాన్ని తనను కలవాల్సిందిగా ప్రధానమంత్రి ఆహ్వానించారు.

**S/B – PM MODI**

హైదరాబాద్‌కు చెందిన ఏరోస్పేస్ స్టార్టప్ **స్కైరూట్ ఏరోస్పేస్** రూపొందించి, తయారు చేసిన 'విక్రమ్-1' భారతదేశపు మొట్టమొదటి ప్రైవేట్ ఆర్బిటాల్ లాంచ్ వెహికల్. 'మిషన్ ఆగమన్' కింద అభివృద్ధి చేయబడిన ఈ రాకెట్, చిన్న ఉపగ్రహాల కోసం తక్కువ ఖర్చుతో కూడిన, అనుకూలమైన లాంచ్ సేవలను అందించడానికి ఉద్దేశించింది. భారత అంతరిక్ష కార్యక్రమ పితామహుడు డాక్టర్ విక్రమ్ సారాభాయ్ పేరు మీదుగా దీనికి విక్రమ్-1 అని పేరు పెట్టారు. దీని విజయవంతమైన ఆర్బిటాల్ మిషన్ భారతదేశ ప్రైవేట్ అంతరిక్ష రంగానికి ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచింది.

**NSD**

-----------------------------------

**VICE PREZ - VIKRAM 1**

దేశ మొట్టమొదటి ప్రైవేట్ ఆర్బిటాల్ లాంచ్ వెహికల్ - 'విక్రమ్ 1' విజయవంతంగా ప్రయోగించబడినందుకు గాను ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ స్కైరూట్ ఏరోస్పేస్‌ను అభినందించారు. ఈ మైలురాయి లాంటి ఘనత భారతదేశ అంతరిక్ష ప్రయాణంలో ఒక కొత్త అధ్యాయాన్ని లిఖించిందని రాధాకృష్ణన్ ఒక సోషల్ మీడియా పోస్ట్‌లో పేర్కొన్నారు.

దేశ మొట్టమొదటి ప్రైవేట్ ఆర్బిటాల్ లాంచ్ వెహికల్ 'విక్రమ్-1' విజయవంతంగా ప్రయోగించబడినందుకు గాను కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ స్కైరూట్ బృందాన్ని అభినందించారు. ఈ మిషన్ దేశంలో విస్తరిస్తున్న ప్రైవేట్ అంతరిక్ష రంగానికి ఒక ప్రధాన మైలురాయిగా నిలుస్తోందని మంత్రి ఒక సోషల్ మీడియా పోస్ట్‌లో పేర్కొన్నారు.

**NSD**

-----------------------------------

**National Film Awards Early**

72వ జాతీయ చలనచిత్ర అవార్డులను ఈరోజు ప్రకటించారు. ఉత్తమ నటుడి అవార్డు ఇద్దరికి సంయుక్తంగా లభించింది. 'చందూ ఛాంపియన్', 'భ్రమయుగం'లో నటనకు గానూ కార్తిక్ ఆర్యన్, మమ్ముట్టిలను ఈ అవార్డు వరించింది. ఉత్తమ నటిగా ఆర్టికల్ 370లో నటనకు గానూ యామి గౌతమ్ పురస్కారానికి ఎంపికయ్యారు. ఉత్తమ దర్శకుడిగా 'అమరన్' తీసిన రాజ్‌కుమార్ పెరియాసామి ఎంపికయ్యారు. ఉత్తమ తెలుగు చిత్రంగా 'కమిటీ కుర్రాళ్లు' జాతీయ పురస్కారానికి ఎంపికైంది. అలాగే ఉత్తమ తమిళ చిత్రంగా 'రాయన్' నిలిచింది. ఉత్తమ ఫిల్మ్ క్రిటిక్‌గా సంజీవ్ శ్రీవాస్తవకు పురస్కారం లభించింది.

**NSD**

-----------------------------------

**KOLKATA-AMIT SHAH**

కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈరోజు పశ్చిమ బెంగాల్‌లో సిలిగురిలోని జుమాగచ్‌లో గల బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ క్యాంపును సందర్శించి, బిఎస్ఎఫ్ సిబ్బందితో ముచ్చటించారు. ఆయన అక్కడ మొక్కలు నాటడమే కాకుండా, 'ప్రహరీ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సరిహద్దు ప్రాంతాల బలోపేతం, జనన మరణాల నమోదు, శాంతిభద్రతల పరిస్థితి సమీక్షించారు.

**NSD**

-----------------------------------

**VAISHNAW - RAMNAGAR DEHRADUN EXP**

కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్, ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి కలిసి వర్చువల్ గా  రామ్‌నగర్ - డెహ్రాడూన్ ఎక్స్ ప్రెస్' రైలును ఈరోజు ప్రారంభించారు. ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల మధ్య రైలు కనెక్టివిటీని మరింత బలోపేతం చేయడానికి ఇది ఒక నూతన శకానికి నాంది పలికింది. జిమ్ కార్బెట్ నేషనల్ పార్క్ ను సందర్శించే

పర్యాటకులు, వన్యప్రాణి ప్రేమికులతో పాటు, రామ్‌నగర్ సమీపంలోని ఆలయానికి వెళ్లే భక్తులకు కూడా ఈ రైలు ఎంతో ప్రయోజనకరంగా మారనుంది. న్యూఢిల్లీ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అశ్విని వైష్ణవ్ మాట్లాడుతూ... ఈ రైలు వారానికి రెండు రోజులు నడుస్తుందని, ఉత్తరాఖండ్‌లోని కుమాన్, గర్వాల్ ప్రాంతాల మధ్య మెరుగైన రవాణా సౌకర్యాన్ని కల్పిస్తుందని తెలిపారు. అలాగే, రిషికేష్ - కర్ణప్రయాగ రైల్వే ప్రాజెక్టు పనులు శరవేగంగా జరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు.

**Byte - Ashwini Vaishnaw**

**NSD**

-----------------------------------

## AADHAR APP

గుర్తింపు సేవలపై దేశ ప్రజలలో పెరుగుతున్న నమ్మకానికి నిదర్శనంగా 'ఆధార్ యాప్' డౌన్‌లోడ్‌ల సంఖ్య నాలుగు కోట్లను దాటింది. ఈ యాప్ ప్రారంభమైనప్పటి నుండి ఇప్పటివరకు 11 లక్షలకు పైగా చిరునామా అప్‌డేట్‌లను సులభతరం చేసిందని ఎలక్ట్రానిక్స్, ఐటీ మంత్రిత్వ శాఖ తెలిపింది. అలాగే, దీని ద్వారా దాదాపు 49 లక్షల మొబైల్ నంబర్ అప్‌డేట్‌లు జరిగాయని, ప్రజలు ఈ యాప్‌లోని బయోమెట్రిక్ లాక్, అన్‌లాక్ సదుపాయాన్ని 19 మిలియన్ల కంటే ఎక్కువగా ఉపయోగించుకున్నారని మంత్రిత్వ శాఖ తెలిపింది.

**NSD**

-----------------------------------

## RAJNATH-IMA CEREMONY

ఆరోగ్యకరమైన సమాజమే బలమైన దేశానికి పునాది అని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. ఈరోజు న్యూఢిల్లీలో జరిగిన ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అవార్డుల ప్రధానోత్సవ వేడుకలో మాట్లాడుతూ.... వైద్య నిపుణులు కేవలం ఆరోగ్య సేవలను అందించడమే కాకుండా దేశ అభివృద్ధికి బలాన్ని చేకూరుస్తున్నారని పేర్కొన్నారు. వైద్యులు తమ అంకితభావం, సేవ ద్వారా దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు.

వైద్యులను గౌరవించడం అంటే దేశ సేవను , దేశ నిర్మాణ స్ఫూర్తిని గౌరవించడమేనని ఆయన చెప్పారు.

**NSD**

-----------------------------------

**REV. GUJ-FIRE**

గుజరాత్‌లోని అహ్మదాబాద్ రామోల్-గత్రాడ్ రోడ్డులో గల ఒక బాణసంచా తయారీ ప్రాసెసింగ్ యూనిట్‌లో ఈరోజు భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో ఎనిమిది మంది మరణించగా, మరో పది మంది గాయపడ్డారు. రేపిడ్ యాక్షన్ ఫోర్స్ (RAF) సిబ్బంది వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని, ఎనిమిది మృతదేహాలను వెలికితీశారు. అలాగే మంటల్లో చిక్కుకున్న, గాయపడిన కార్మికులను రక్షించారు. పలు అగ్నిమాపక వాహనాలు కూడా తక్షణమే ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చాయి. ప్రస్తుతం మంటలను ఆర్పడానికి సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. గాయపడిన వారిని సమీపంలోని ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు.

**NSD**

-----------------------------------

**JITENDRA - PENSIONERS**

ఫిర్యాదుల పరిష్కారం అనేది కేవలం అర్జీలను క్లియర్ చేయడానికే పరిమితం కాకుండా, పెన్షనర్ల ఆందోళనలు, ఆకాంక్షలను తీర్చడంపై దృష్టి పెట్టాలని కేంద్ర సిబ్బంది, ప్రజా ఫిర్యాదులు, పెన్షన్ల శాఖ సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు. పెన్షనర్లు కోర్టులను ఆశ్రయించాల్సిన అవసరం లేకుండా, పెన్షన్ సంబంధిత వివాదాలను పరిపాలనాపరంగానే పరిష్కరించాలని డాక్టర్ సింగ్ స్పష్టం చేశారు. ఈరోజు న్యూఢిల్లీలో జరిగిన '2వ నేషనల్ వర్క్ షాప్ ఆన్ పెన్షన్ లిటిగేషన్' లో ప్రసంగిస్తూ... పెన్షన్, పెన్షనర్ల సంక్షేమ శాఖ పలు పౌర-

కేంద్రీకృత సంస్కరణలను ప్రవేశపెట్టిందని, పారదర్శకత, సామర్థ్యాన్ని పెంపొందించడానికి ఆన్‌లైన్ వ్యవస్థల ద్వారా పెన్షన్ సేవలను డిజిటలైజ్ చేసిందని తెలియజేశారు.

**NSD**

-----------------------------------

**IMD WEATHER**

అరుణాచల్ ప్రదేశ్, అస్సాం, మేఘాలయ, ఛత్తీస్‌గఢ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో ఈ రోజు భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తెలిపిది. బీహార్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, హిమాచల్ ప్రదేశ్, జార్ఖండ్, కర్ణాటక, కేరళ, మాహె, ఒడిశా , ఈశాన్య రాష్ట్రాలలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. కోస్తా ఆంధ్రప్రదేశ్, జమ్మూ కాశ్మీర్, లద్దాఖ్, మహారాష్ట్ర , మరాఠ్వాడా ప్రాంతాలలో రేపు అక్కడక్కడా ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.

**NSD**

-----------------------------------

<u>**తెలుగుతేజం:**</u>

తెలుగు తేజం పీవీ సింధు జపాన్ ఓపెన్ ఫైనల్‌కు చేరిన తొలి భారత మహిళా షట్లర్‌గా రికార్డు నెలకొల్పారు. ఈ ఉదయం జరిగిన సెమీఫైనల్‌లో చైనాకు చెందిన చెన్ యుఫీయ్‌పై తొలి గేమ్‌ను 21–19తో గెలిచిన సింధు, రెండో గేమ్‌లో 15–10 ఆధిక్యంలో ఉన్న సమయంలో ప్రత్యర్థి గాయంతో రిటైర్డ్ హర్ట్‌గా వైదొలగడంతో ఫైనల్‌కు అర్హత సాధించారు.

**DESK**

------------------------------

**SANJIO EP-I 18/07/26**
**REV VIKRAM ONE SUCCESSFUL**